"ఏంట్రా!... నాను నూతేమునిలోణ్ణి... నీపెళ్ళాం రోగంతో పడివుంది. యిదేరా నీయాపకం?..." అని అరిచాడు. వెంకడు చేతిలో కర్రను మూలబెట్టి పైడికోసం యిల్లంతా కలయచూశాడు. పైడి అక్కడ లేకపోవటంతో ఆరాటంగా బయటకు వచ్చాడు. రావిచెట్టు కిందచాపమీద పైడిని చూచేసరికి ఏదో బాధ ఆతురత వెన్నంటాయి. చల్లనిచెయ్యి ఒంటిమీద పడేసరికి పైడి వులిక్కిపడిలేచింది. వెంకడు పక్కగాకూర్చుని పైడితలను తనభుజంమీద ఆనించుకుని "ఈయాల భోంచేశావా నేవా?..." అన్నాడు: పైడి వెనక్కి జరిగి కారేకన్నీటిని చెంగుతో ఒత్తుకుంది.

దారిద్ర్యంతోపాటు రోగాలు కూడా పూరిగుడిసెల్లో నాట్యాలాడుతుంటాయి. మామ నాల్గురోజులుగా ఏకటాకీన మూల్గుతున్నాడు. పైడి రెండుసార్లు నాగాపెట్టేసరికి అమ్మగారు మాన్పించేశారు. అత్త పొయ్యిముందుంచిన కుండలో బియ్యం పోయటానికి తెసుకుంది. పైడి రెండు మూడిళ్ళలో అడిగివచ్చింది. తనకికట్టని జీతం యిస్తామన్నారే గాని సబబుగా మాట్లాడలేదు. అత్తకోడల్ని మందలించి "యీగోలకోలింట్లోనైనా ఒప్పుకోయే.... మనకి రోజెలాగడుసుద్ది?" అని చెప్పింది.

పైడి తలుపులమ్మని బ్రతిమాలి ఒక రూపాయి చెంగునకట్టుకొచ్చింది. సాయంత్రం బజార్లోకెళ్ళి సామానంతా తెచ్చి అత్తకందిచ్చింది. మామ చిక్కిశల్యమయ్యాడు. జబ్బు నయమయినా, ఒంట్లో శక్తిమాత్రం చేకూరలేదు. వెంకడు ఏమనుకున్నాడో ఏమోకాని పనిలోకెళ్ళి రోజుకి పావలా తెచ్చి పెళ్ళాం చేతిలో పెడుతున్నాడు. పైడి మొగుడిబుద్ధి కొంచెం మళ్ళిందని లోపలసంబరపడింది. ఆరాత్రి మళ్ళె మొగ్గ లలంకరించుకుని చాకింటిచీరకట్టి పల్చటిరవికతొడిగి రంభలా తయారయింది. అత్త కోడలిఅందాన్ని చూసి తానుకూడా వుప్పొంగింది. కానిఆమెని ఒకనిరాశమాత్రం పీడిస్తోంది. కోడలు పిల్లల్ని కనటంలేదనే.. పెళ్ళయినా ఏళ్ళయినా కోడలికడుపున ఒక కాయకాయక పోవటంతో తనకి ఏదో బాధగావుండేది. మర్నాడు మొగుడిపక్కగా కూర్చుని చుట్టనంటిస్తూ "మన యెంకడికి ఎప్పుడు పుడతాడో పిల్లోడు?" అని మొగుడు వంకచూసింది బాధగా. పైడి అత్తనూమళ్ళి చూసి నిట్టూర్చింది "అసహాయనని."

తలుపులమ్మ చడిచప్పుడు కాకుండా పుత్రుడ్నికనిఆనందంగావుండటంతో పైడికి మరింత చిర్రెత్తుకొచ్చింది. ఆవేళ వెంకడు అనుకోకుండా పైమీదిగుమాలు చెప్పులజత తెచ్చుకునేసరికి పైడికి మరింతకడుపు ఉడికిపోయింది. అత్తతో సమానంగా తినుకూడా నోరేసుకుపడింది. వెంకడుకి అక్కడ వుండ బుద్ధిపుట్టలేదు. మారుమాట్లాడకుండా అన్నంతిని, మంచంమీద పడుక్కున్నాడు. తెల్లవారుసరికి వెంకడు పైడి నుద్దేశించి "నాను ఈఇంట్లో వుండలేకుండున్నను... యింకేడకైనాపోయి సుకంగా వుంటాను బాబూ..." అన్నాడు. పైడి కోపంగా మొహంపెట్టి "గాయయ్య పనిపాటలు నేవు ...ఇక నాను నువ్వుకూడా చంపాయించక పోతే యిల్లెలాగడుద్ది అనుకున్నా?..." అని అడిగింది. వెంకడు కోపంతో పక్కలో గట్టిగాగుద్ది "నీపాటే నేటి మామ తినేది?...నాను పాటడటం లేదంటే?..." అని వెళ్ళిపోయాడు.

పైడి పనిపాటలుచేస్తూ మామూలు ధోరణిలోపడ్డా వెంకడు యిక మళ్ళీ గుమ్మం తొక్కడని నిశ్చయించుకుంది. మామ ఆరోజుకారోజు క్షీణించి పోతున్నాడు. మధ్యాహ్నం అత్త మామవాళ్ళ సరదాకోసం బావమరదివూరు కొవ్వూరు వెళ్లారు. పైడి ఒకర్తే ఆలోచిస్తూ గుమ్మంలో కూర్చుంది. సత్తెయ్య ఎద్దును చెట్టుకుకట్టి బండిని పక్కగావుంచి పైడి గుమ్మంలో అడుగు పెట్టాడు. పైడి నిర్ఘాంతపోయింది. "ఏటే పైడీ!...యెంకడుజాడ లేదేయే ... నువ్వు నూస్తే సగమయిపోతుండవు ..." అన్నాడు. పైడి గొంతుక సవరించుకుంటూ "ఏటో...నాపున్నెం అలాగుంది...అంతా ఆ బగమంతుడి దయ బాబూ..." అని జవాబిచ్చింది. కాని పైడి సత్తెయ్యలాటి ధాటి మనుష్యులు తనతో మాట్లాడటం ప్రమాదమనిమాత్రం భయపడింది.

రోజులిలా గడుస్తూండగానే సత్తెయ్య పైడిమీద కన్నేశాడు. పైడి పనిలోకెళ్తోంటే పక్కకిపిల్చి పిచ్చిగా ఏదో చెప్పాడు. పైడి బెదిరిపోయి "నామానాన్న నన్నుండనీబాబూ..." అని మాత్రం అంది. రాత్రి అత్తగారు కోడలిమీద దండెత్తేసరికి పైడి మనసు సత్తెయ్యమాటల్లోని సత్యాన్ని గ్రహించింది. "చూడుపైడి!...మనిద్దరం చుకంగావుందాము...నామాట ఇనుకుంటే నిన్ను నా నెత్తినెట్టుకోనివూరేగుతానే..." అన్నాడు.. పైడి సత్తెయ్యమాట్లకి నేల చూపులతో జవాబిచ్చింది అంతే...ఆరాత్రి పైడికి పయిటలేదు. యిద్దరూ ఆ రావిచెట్టు మొదట్లోనే అమావాస్యచీకట్లో ప్రేమికులుగా నిలబడ్డారు. వారి ప్రమాణికాలు ఆరావికొమ్మలు, వాటిమీదుండే తల్లకిందుల పిట్టలు నిదర్శనంగా తీసుకున్నాయి.

వెంకడు రాత్రిపన్నెండుగంటలకి గుడిసె చేరాడు. పైడి అప్పుడే తన ప్రేమ కౌగిలి వీడి మంచంమీద పడుక్కుంది. పైడికి ఏదో అవ్యక్తానందం కల్పించింది సత్తెయ్య కౌగి


## అతిమూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బులక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల పెనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్ళల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

**VENUS RESEARCH LABORATORY**
Post Box No. 587, Calcutta (A.P.W)

**సంపూర్ణ శరత్ సాహిత్యం**
*40 పుస్తకాలలోనూ.. 14సంపుటములుగానూ.. వెలువడినాయి / వివరాలకు ---
**దేశికవితామండలి, విజయవాడ2**

## నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యధాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ. 10/-లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్షన్)

# శీతకట్టు

లిలో. యింక వెంకడుమొహం చూడనని ఒట్టేసుకుంది. పైడి కప్పుకున్న దుప్పటి తప్పించి తట్టాడు పైడిభుజంమీద వెంకడు. "ఒలే!...లెగవే...ఏటా మొద్దు నిద్ర..." అన్నాడు పైడి కోపంగా లేచి "ఏట్రా...నువ్వనేదీ ... నీ యిష్టమొచ్చిన చోటికి పో ... నేన్నీ పెళ్లాన్ని కాదు..." అంది. వెంకడుకి దిక్కుతోచలేదు. యిన్నాళ్లుగా పైడినోటంట అలాటిమాటవిని ఎరుగడు. దానికి శాస్తి దెబ్బలుగా పగ తీర్చుకున్నాడు వెంకడు. పైడి ఆ దెబ్బలకి తట్టుకోలేక నాలుగోజులు మంచానపట్టింది. చుట్టుపక్కలవాళ్లంతా వెంకడుమీదకి తిరగబడ్డారు.

పైడి పిల్లాడ్ని కనబోతోందని తెలిసేసరికి అత్త, మామ చాలా సంతోషించారు. వెంకడు కొంతబుద్ధి తెచ్చుకుని పెళ్లాంతో సరదాగా మాట్లాడుతున్నాడు. కాని పైడి మొగుడిమంచితనంచూసి లోపల తన్ను తాను తిట్టుకుంది తనకి పుట్టబోయే శిశువు ఎవరిశిశువో ... తానుచేసినద్రోహం కనుక భర్తకిగాని అత్తమామలకిగాని తెలిస్తే దాని ప్రతిఫలం ఎంతదాకా పోతుందోకూడా బాగా తెలుసు. పైడి ఓపలేనిమనిషి కావటంతో మామ కొంతశక్తిని చేకూర్చుకుని పెళ్లాంచేసిన రొట్టెల్ని అమ్మకం పెట్టాడు. ఏదోవిధంగా యిల్లు బాగానే నడిచిపోతోంది. వెంకడు పెళ్లానికి ఐదు రూపాయలచీర తెచ్చిపెట్టాడు. తల్లి ఏదో అందామని నోరు తెరిచిందికాని తనకోసాలు తనకిచ్చే మనవణ్ణి తల్చుకునేసరికి కోపమంతా పటాపంచలయింది.

వేసంగిలవటంతో అంతా బయట రావి చెట్టుకింద చాపలుపరుచుకునిపడుకున్నారు. వెంకడుబుద్ధికి కొంచెం తిరుగుడు వచ్చినట్టుంది. చడీ చప్పుడుగాకుండా వెళ్లిపోయాడు. మళ్ళీ దరిద్రం, రోగం ప్రారంభం ... "పైడీతల్లీ! ఈపూటనుంచి నాను పనిలోకెల్తా ... నువ్వే వంట చెయ్యే..." అంది కోడల్ని. కోడలు తల ఆడించి వంటింట్లో కెళ్లింది. మామ సాయంత్రం కోడలుచేసిన గంజిలో ఉల్లిపాయ నంచుకుని ఆపూటకి ఆకలి చల్లార్చుకున్నాడు. మామకి కుక్కిమంచం మీద చిరుగుచాపపరిచి తాను అన్నానికి కూర్చుంది. రాత్రయేసరికి కడుపులో పోట్లు వచ్చాయి. అలాగే నెమ్మదిగా కడుపు రాసుకుంది. ఆ నిశిరాత్రిలో, తనబాధ ఎవరితో చెప్పుకుంటుంది? ... ఒచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ నెమ్మదిగా మూల్గింది అత్తకి ఒక గంటకి మెలుకువ వచ్చిలేచింది. "ఏటే...కడుపునొస్తందా? ...నాతో సెప్పినావుగాదేయే ... మాపటికి ఏడాకటేరుకో సూపించేదాన్నిగా! ..." అంది.

పైడిని డాకరుదగ్గిరికితీసికెళ్లింది. అక్కడి రోగులవరుస చూచేసేసరికి పైడిని ఏ రెండు గంటలకోకాని చూడడని నిశ్చయించుకుంది డాక్టరువచ్చి పైడిని చూసేలోపున ఎంతో బాధపడింది. అత్తగారు కంటనీరు పెట్టుకుంటూ డాక్టర్ని ఎంతో ప్రాధేయతతో అడిగింది. "డాకటేరుగారూ!... బాబూ....కూంత ఈ ఖుర్రదాన్ని సూడండి బాబూ .... రాతిరికాడనించి అదేయిదంగా బాధపడతందిబాబూ...." అని చెప్పింది. డాకరుగారు నవ్వుతూనే రోగిని పరీక్షించి ఏదో మందురాసి యిచ్చాడు. ఆమందుకి ఏఎనిమిదో కావాలి .... పైగా డాకరుబిల్లు ఐదు రూపాయలు .... యింకేముంది? .... యింటికెళ్లి గుండె బాదుకుని ఏడ్చింది. కోడలిబాధ చూడలేకుండావుంది. కొడుకు చిల్లిగవ్వ యివ్వడు సరికదా, యిల్లేపట్టడు. పక్క వాళ్లంతావచ్చి తనని తిట్టారు. "ఏమే .... కొడుకుని బాగుపరుసుకోలేని దానివి ఏటి సెయ్యగలవే....యింకా ఎన్నాళ్లేటి నీమొగుడు నువ్వు పాటవేది?...." అన్నారు. అత్త ఏడుస్తూ "నానేటి సేయనమ్మా....ఆడు నా మాట యినుకోడు.... పైడి నూస్తే కనబోతంది ...." అంది బాధగా.

యింట్లో మిగిలివున్న రాగిచెంబు, చిన్న యిత్తడిబిందె తాకట్టు పెట్టింది పైడిఅత్త. యింక తన కాళ్లకున్న అందెలు కడియాలు, చెవులవి ముక్కులవికూడా తీసింది అమ్మటానికి. మొగుడు నాల్గుమాటలుఅని మాన్పించాడు. మొగుడు బయటికివెళ్లగానే "అప్పలసామిని" పక్కింట్లోంచి పిల్చి "సూడుబాబూ....కూంత ఈ సెవులకమ్మలు, ఈముక్కుపుల్ల అమ్మి కూంత డబ్బొట్రా బాబూ .... " అని పురమాయించింది. ఆ వచ్చిన కాస్త డబ్బుతోటి కోడలికి వైద్యం చేయించింది. పైడిఅత్తపడేబాధ చూచేసరికి తనకి ఏదో ఆవేదన, దుఃఖం ముంచెత్తాయి.

పైడి చిన్నప్పుడే తల్లితండ్రిపోవటంతో పైడి అత్తగారు తల్లితండ్రిలేనిపిల్ల తన పిల్లాడికి చేసుకుంటానని వాగ్దానం చేసింది. అప్పటినుంచి పెళ్ళయేవరకు పైడి తన మేనమామలదగ్గిర, మేనత్తలదగ్గిర, పెరిగింది. అలాటిపిల్ల తనింటికొచ్చిన మర్నాటినుంచి కూలినాలిచేసి ఆడబ్బు అత్తగారికిచ్చి తనకి చేతనయినంతవరకు అత్తమామల అభిమానాన్ని చూరగొనాలని ప్రయత్నించింది. వెంకడు పెళ్లయిన రెండేళ్లదాకా ఏమంత చెడ్డతిరుగుళ్లు తిరిగేవాడుకాదు. కాని స్నేహితులప్రభావం వెంకడ్ని యిల్లు పట్టకుండా చేసింది.

అత్తగారు పొయ్యి అంటించిందేకాని కుండలో బియ్యం నిండుకున్నాయి. మామగారు అమ్మే రొట్టెలు మట్టిగా వున్నాయన్న వంకతో కొనేవాళ్లంతా ఆరోజు పుచ్చుకోలేదు. ముగ్గురూ మూడుమూలల తల చేతుల్లో పట్టుకుని దిక్కుతోచకుండా కూర్చున్నారు. అత్త యింక తెగించి తానే పనిలోకెళ్లి పాటుపడతానని బయల్దేరింది. అలవాటులేనిచేసుల్తో తోమేసరికి రాత్రికి చేతులన్నీ పొక్కులెక్కినాయి. పైడి యింక కనేరోజులు దగ్గరకొచ్చాయి. పైడి రొప్పుతూ రోజుకుంటూ అలాగే మామకి అత్తకీ కాస్త గంజికాచి పోస్తోంది. మామగారు మనసుకు బలంగా ఏ జబ్బులు లేకుండావుంటే తిరుపతికొండకి తెస్తానని దణ్ణం పెట్టుకున్నాడు.

అత్తగారు పనిలోకెళ్ళిపోయింది. మామ రొట్టెలమ్మకాని కెళ్లేడు. పైడి పొద్దుటి నుంచి కడుపునొప్పితో బాధపడుతోంది. కాని అదేదో మామూలునొప్పిగా భావించి అత్తకి చెప్పింది కాదు అంతే....అత్త ఒచ్చే లోపున మంచంమీదపడి కేకలతో బాధపడుతోంది. ఇంతలోను చుట్టుపక్కల వున్న ముసలమ్మలు బయల్దేరొచ్చారు. అత్త బుట్టను అమడదూరాన విసిరి "నా కర్మం కాల....యింత బలగంవుండగా నే పైడి తల్లి బాధపడతందా!....నాను ఈరోజుల పనిలోకి మానేదునే, నాకు తెలిసింది గాని ...."తల బాదుకుంటూ పైడిదగ్గిరి కెళ్ళింది. అంతలోనే పైడి బంగారంలాంటి కొడుకుని కనింది. అందరూ పుట్టిన పిల్లాడి అందాన్ని చూసి ఆశ్చర్యపోయారు.

శీతాకాలం .... చలి ఎక్కువగా వుంది. పైడి నెలకూడా వెళ్ళని బాలెంతరాలు. అత్త చీకటితోనే పనిలోకెళ్ళిపోతోంది మామ రెండురోజుల్నించి జ్వరంతో బాధపడుతున్నాడు. పైడి చంటిపిల్లాడికి ఉగ్గులవిపోసి పిల్లాడ్ని పడుకో

58 సం॥ లుగా లోక ప్రఖ్యాతిజెందిన
మదనమంజరి మాత్రలు
ఈ మాత్రలు స్వప్న దోషము, శీఘ్రపతనము ధాతుక్షీణమువలన పుట్టురోగములను తొలగించి, చిక్కని వీర్యమును పుట్టించి, ధాతువును గట్టిపరచును అజీర్ణమును పారదోలి, జీర్ణశక్తిని వృద్ధిపరచును. శరీరమునందు ఉత్సాహమునిచ్చును
40 మాత్రలు వెల రు. 1-4-0 లు.
మదనమంజరి ఫార్మసీ
184, వైనాటిణారు రోడు. మద్రాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి- ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్
నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ ట్రంకురోడ్
ఇతర కేంద్రాలలో ఏజెంట్లుకావాలి

చేసింది. మామ మూల్గుతూనే "సైకి!.... కొంత వేడిగంజి తొరగా కాచియ్యి, యేటో. ఈ శీతకట్టుకి రొంపదగ్గు భారంగా వుందినాకు...." అన్నాడు. మర్నాడు ఇంటిపిల్లాడు సైకికూడా రొంపదగ్గుతో పడిపున్నారు. అత్త బెంగతోనే పనిమాని యింట్లో వుండిపోయింది. మామ పిల్లాన్ని పిలిచి "నాను రొమ్మెలట్టుకుని పోతన్నాను ....నువ్వు బెంగపడకు....అదేపోద్ది....ఈ శీతకట్టుకి అందరూ లొంగిపోతన్నారే...." అని సముదాయించాడు. అత్త సైకి నుదుటిమీద చెయ్యేసి "ఈశీతకట్టుకి ఇంతేనే....పిల్లాడ్ని దగ్గరగా పడుకోనియ్యి.... యెచ్చగా వుంటది....ఈ శీతకట్టు పోంగానే మన రోగాలు కుదిరిపోతయి...." ★

